
పూజలు నిర్వహిస్తున్న నందకిశోర్ వ్యాస్ బిలాల్


వేడుకల్లో గడ్డం శ్రీనివాస్‌యాదవ్



కార్వాన్‌లో ఉట్టి కొడుతున్న చిన్నికృష్ణుడు

రారా కృష్ణయ్య..

శ్రీ కృష్ణ జన్మాష్టమిని అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధుల్లో అన్ని ప్రాంతాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలు ఉదయం నుంచి భక్తులతో పోటెత్తాయి. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు కృష్ణుడు, రాధా, గోపికల వేషధారణ చేసి మురిసిపోయారు. చిన్నారుల వేషధారణలు, ఉట్టికొట్టే కార్యక్రమం, రాధాకృష్ణుల నృత్యాలు ఉత్సాహంగా జరిగాయి. – అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


జాంబాగ్‌లో.. పాండుయాదవ్


హనుమాన్ నగర్‌లో..




పూజలు చేస్తున్న సంతోష్‌గుప్తా, మమతా గుప్తా


సయ్యద్ అలీ చబుత్రాలో..


ఐఎంవీలో..


కృష్ణుడి వేషధారణలో జీత్ కల్లా

ఇస్కాన్ ఆలయానికి పోటెత్తిన భక్తులు

అబిడ్స్: అబిడ్స్ ఇస్కాన్ ఆలయానికి భక్తులు పోటెత్తారు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి వేలాది మంది తరలి రావడంతో గురువారం అబిడ్స్ పరిసర ప్రాంతాలన్నీ ట్రాఫిక్ జాం అయ్యింది. రాత్రివేళ దాదాపు రెండు లక్షల మంది రావడంతో అబిడ్స్ నుంచి నాంపల్లి స్టేషన్ రోడ్డు వెళ్లే రహదారిని పోలీసులు వాహనాల రాకపోకలను నిలిపివేశారు. ఇన్‌స్పెక్టర్లు నర్సింహా రాజు, నర్సింహ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లంకల రవికుమార్ల ఆధ్వర్యంలో భారీ ఎత్తున బారికేడ్లు ఏర్పాటు చేసి భక్తులను ఆలయంలోకి అనుమతించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా



పోలీసులతో పాటు ఆలయ కార్యదర్శి శంభు వైష్ణవదాస్ ఆధ్వర్యంలో సకల ఏర్పాట్లు చేశారు.


జంగమ్మెట్‌లో..


అయోధ్యనగర్‌లో..


విజయనగర్ కాలనీలో..


పటేల్‌నగర్‌లో..

మటన్ క్యాంటీన్ సంబంధిత వ్యాపారం ఆరెకటికలకే ఇవ్వాలి

జియాగూడ: మటన్ క్యాంటీన్ వంటి సంబంధిత వ్యాపారం ఆరెకటికలకే కేటాయించాలని తెలంగాణ ఆరెకటిక యువజన సంఘం అధ్యక్షుడు వి.దిలీప్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జి.నరేష్, కోశాధికారి వి.హరిలాల్ కోరారు. గురువారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆరెకటిక కులానికి సంబంధించిన కులవృత్తి మాంసం విక్రయాలు, ఇతర వ్యాపారాలు కొన్ని వందల ఏళ్ల నుంచి వీటిపై ఆధారపడి ఉపాధి పొందుతున్నామన్నారు. ఇటీవల షీప్ అండ్ గోట్ చైర్మన్ బాలరాజుయాదవ్ కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా యాదవులకు కూడా మాంసం, మటన్ క్యాంటీన్ వంటి సంబంధిత వ్యాపారం అందిస్తారని ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర ఆరెకటిక యువజన సంఘం నాయకులు

ఉపాధ్యక్షుడు జె.నరేష్, కె.మోహన్, ఎస్.ప్రభాకర్, నవీన్‌రాజ్, రాజు, మిథున్, అంజన్‌కుమార్, శ్యామ్‌ప్రసాద్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

శాంతియుతంగా షియా ముస్లింల ర్యాలీ




ర్యాలీలో పాల్గొన్న డీసీపీ సాయి చైతన్య

చార్మినార్: కర్బలా యుద్ధ మైదానంలో ఇస్లాం పరిరక్షణ కోసం అశువులు బాసిన హజ్రత్ ఇమామ్ హుస్సేన్ ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ షియా ముస్లింల ఆధ్వర్యంలో కోట్లా ఆలిజా నుంచి దారుషిఫా వరకు పెద్ద ఎత్తున అర్బయిన్ ర్యాలీ జరిగింది. దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య, అదనపు డీసీపీ షేక్ జహంగీర్, మీర్‌చౌక్ ఏసీపీ వెంకటేశ్వర్ రావు తదితరులు బందోబస్తును పర్యవేక్షించారు.

చార్మినార్ నుంచి బీజేపీ టికెట్ కేటాయించండి

చార్మినార్: చార్మినార్ నుంచి తనకు టికెట్ కేటాయించాలని కోరుతూ బీజేపీ గోల్కొండ జిల్లా కార్యవర్గ సభ్యుడు చేతన్ కుమార్ సూరి గురువారం దరఖాస్తు చేసుకున్నారు. అంతకుముందు పాతబస్తీ రాంబక్షిబండ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. కొంతకాలంగా పార్టీలో కొనసాగుతూ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న తాను ఈసారి జరిగే శాసనసభ ఎన్నికల్లో చార్మినార్ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తున్నానన్నారు.


దరఖాస్తు చేసుకుంటున్న చేతన్ కుమార్ సూరి

ఆనంద్‌గుప్తా, పెంటప్ప, మెగారాణి, నిత్యా పారిక్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే టికెట్ కోసం అభ్యర్థన


ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు అందజేస్తున్న సత్యనారాయణ

చాంద్రాయణగుట్ట: పార్టీ ఆవిర్భావం నుంచి పని చేస్తున్న తనకు చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని బీజేపీ సీనియర్ నాయకుడు ఊరడి సత్యనారాయణ కోరారు. ఈ మేరకు పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌ను కలిసి తన బయోడేటాను అందజేశారు. దశాబ్ధాలుగా పార్టీ కోసం పని చేస్తున్న తన సేవలను గుర్తించాలన్నారు.

చార్మినార్ నుంచి ఉమామహేంద్ర దరఖాస్తు

చార్మినార్: చార్మినార్ నుంచి పార్టీ అధిష్టానం తనకే టికెట్ కేటాయించాలని గోల్కొండ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి టి. ఉమామహేంద్ర నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో దరఖాస్తును అందజేశారు. చార్మినార్ బీజేపీ కన్వీనర్ సురేందర్ ఆధ్వర్యంలో చార్మినార్ నుంచి పలువురు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాతబస్తీ నుంచి పార్టీ కార్యాలయానికి తరలివెళ్లి కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేషంకు దరఖాస్తు అందజేశారు.



క్లుప్తంగా...

బోగస్ ఓట్లను ఏరివేయాలి



గోల్కొండ: లంగర్‌హౌస్‌లో హనుమాన్ ఆలయాన్ని బీజేపీ నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి సందర్శించారు. ఈ గుడికి ఉన్న ఇంటి నంబర్‌పై 33 బోగస్ ఓట్లు ఉన్నాయని బీజేపీ నాయకులు ఆయనకు తెలిపారు. దీంతో వెంటనే ఆయన కార్వాన్ నియోజకవర్గం ఈఆర్‌ఓ తో ఫోన్‌లో మాట్లాడుతూ.. ఈ గుడి పేరుమీద ఉన్న బోగస్ ఓట్లను వెంటనే తొలగించాలని కోరారు. అంతే కాకుండా కార్వాన్ నియోజకవర్గంలో బోగస్ ఓట్లను వెంటనే ఏరివేయాలని ఆయన కోరారు. అమర్‌సింగ్, ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్, గోవర్ధన్, డిజ్‌వర్‌సింగ్, నాగేందర్ ప్రకాష్ రెడ్డి ఉన్నారు.

ఆకట్టుకున్న 'ఏకచక్రం'



గన్‌ఫౌండ్రీ: పాఠశాల స్థాయి నుంచే చిన్నారుల్లో నాటక రంగం పట్ల మక్కువ కల్పించాలని రంగస్థల నటులు పాలకుర్తి రఘురామ శర్మ అన్నారు. గురువారం తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ సౌజన్యంతో తెలంగాణ థియేటర్, మీడియా రిపర్టరి ఆధ్వర్యంలో విద్యాపీఠం ప్రాంగణంలో ఏకచక్రం అనే సాంస్కృతిక నాటకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి నాటక ప్రదర్శనలు పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయన్నారు. విద్యాపీఠం సభ్యులు సాకేత రామ శర్మ, సంస్థ అధ్యక్షుడు రమేష్ కిషన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై కత్తితో దాడి

రాజేంద్రనగర్: వివాహేతర సంబంధం కారణంగా ఓ యువకుడు మరో యువకుడిపై కత్తితో దాడి చేసిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. రాజేంద్రనగర్ గాంధీనగర్ ప్రాంతానికి చెందిన నర్సింహ, బాలరాజు దూరపు బంధువులు, నర్సింహ భార్యతో బాలరాజు గత కొంతకాలంగా వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడు. ఈ విషయం తెలిసిన నర్సింహ బాలరాజును పలుమార్లు హెచ్చరించాడు. అయినా అతను తన వైఖరి మార్చుకోకపోవడంతో గురువారం ఉదయం పనికి వెళ్తున్న బాలరాజును అడ్డుకున్న నర్సింహ అతడిపై కత్తితో దాడికి దిగాడు. తీవ్రంగా గాయపడిన బాలరాజును పోలీసులు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'మళ్లీ బీఆర్‌ఎస్‌దే అధికారం'

అబిడ్స్: సీఎం కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతోనే తిరిగి బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తోందని బీఆర్‌ఎస్ నగర కో ఆర్డినేటర్, ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలు బీఆర్‌ఎస్ వైపే మొగ్గుచూపుతున్నారన్నారు. ఈ ఎన్నికల్లో సీఎం చేపట్టిన ప్రగతి, సంక్షేమ పథకాలతోనే బీఆర్‌ఎస్ అఖండ విజయం సాధిస్తుందన్నారు. దాసోజ్ శ్రవణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ నాయకులు


దాసోజ్ శ్రవణ్‌ను సత్కరిస్తున్న పప్పుమాత్రే తదితరులు

పప్పుమాత్రే ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


మంత్రి తలసానికి వినతిపత్రం అందజేస్తున్న జీవన్ సింగ్ తదితరులు

గోల్కొండ: అర్హులందరికీ గృహలక్ష్మి, దళితబంధు మంజూరు చేయాలని బీఆర్‌ఎస్ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టి.జీవన్ సింగ్ కోరారు. ఆయన గురువారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గంలో గృహలక్ష్మి, దళితబంధు పథకాలకు ఎందరో దరఖాస్తు చేసుకున్నారని, వీరికి వెంటనే ఆర్థిక సహాయం అందజేయాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేసీఆర్ మాటకు కట్టుబడి ఉండే ముఖ్యమంత్రి అని, పేద, బడుగువర్గాలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా సరితూగదని ఆయన అన్నారు. కార్వాన్ నియోజకవర్గంలో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్నవారందరికీ న్యాయం జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఘనంగా ఏఎన్‌ఆర్ నాటక పోటీలు

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో యువ కళావాహిణి ఆధ్వర్యంలో సినీ నటుడు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతిని పురస్కరించుకుని డాక్టర్ అక్కినేని నాగేశ్వర్‌రావు నాటక కళాపరిషత్ 29వ ఉభయ తెలుగు రాష్ట్రస్థాయి నాటక పోటీలు రవీంద్రభారతిలో ఘనంగా జరుగుతున్నాయి. రెండవ రోజు అయిన గురువారం చైతన్య కళాభారతిచే ఖరైదన జైళ్లు, జిల్లా రంగస్థల కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కనువిప్పు, పండు క్రియేషన్స్ ఆధ్వర్యంలో 'పక్కింటి మొగుడు' నాటకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నాటక కళాపరిషత్ అధ్యక్షులు సారిపల్లి కొండల్‌రావు మాట్లాడుతూ.. ఈనెల 8న ఈ నాటక


మాట్లాడుతున్న సారిపల్లి కొండల్‌రావు

పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగస్థల నటుడు పద్మశ్రీ గుమ్మడి గోపాలకృష్ణ, యువ కళావాహిని అధ్యక్షులు లంకా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హుక్కా పార్లర్‌పై దాడి.. ఇద్దరి రిమాండ్



వివరాలను వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ రవీందర్

గౌలిపురా: అక్రమంగా హుక్కా పార్లర్‌ను నిర్వహిస్తున్న ఇద్దరిని భవానీనగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. విలేకర్ల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఎం. రవీందర్ నిందితుల వివరాలను వెల్లడించారు. తలాబ్‌కట్టా మురాద్ మహల్ రోడ్డు ప్రాంతానికి చెందిన సయ్యద్ జిలానీ (49), సయ్యద్ కబీర్ (21)లు తండ్రీకొడుకులు. వీరు కొంతకాలంగా అక్రమంగా హుక్కా పార్లర్‌ను నిర్వహిస్తున్నాడు. విశ్వసనీయమైన సమాచారం మేరకు భవానీనగర్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ తన పోలీసులు సిబ్బందితో కలిసి మంగళవారం హుక్కా పార్లర్‌పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సయ్యద్ జిలానీ, సయ్యద్ కబీర్‌లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి హుక్కా పరికరాలు, ఫ్లేవర్, రెండు సెల్‌ఫోన్లు, రూ.8100ల నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నరేందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆషూర్‌ఖానాలను సందర్శించిన ఎమ్మెల్యే



చార్మినార్: షియా ముస్లిం యాత్రికుల సౌకర్యార్థం హైదరాబాద్‌లో గెస్ట్‌హౌజ్ నిర్మించాలని బీజేపీ ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు. గురువారం మొహర్రం 40వ రోజు సంతాప దినాలను పురస్కరించుకొని దారుషిఫాలోని అజాఖానా జహేరా, సర్తుకా అలావా తదితర ఆషూర్‌ఖానాలను బీజేపీ రాష్ట్ర ఎలక్షన్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, బీజేపీ కర్ణాటక ఎమ్మెల్యే డాక్టర్ శైలేందర్ బెల్దాలే, బీజేపీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ, అంజుమన్–ఇ–మాసూమీన్ అధ్యక్షులు మీర్ ముక్తార్ అలీ, బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు సంరెడ్డి సురేందర్ రెడ్డి, మీర్ జాన్ అలీ తదితరులు సందర్శించారు. వారు మాట్లాడుతూ.. పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు


సత్యనారాయణ

చార్మినార్: పాతబస్తీలోని ప్రధాన రోడ్లలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ట్రాక్టర్లపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని సౌత్, ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కందుల సత్యనారాయణ హెచ్చరించారు. ఈ మేరకు చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా రాళ్లను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నామన్నారు. ఇప్పటికే ఆర్టీఏ అధికారులకు సైతం సమాచారాన్ని అందజేసి చర్యలు తీసుకోనున్నామన్నారు.

నేడు మీరాలంమండిలో సామూహిక వరలక్ష్మీ వ్రతం

చార్మినార్: మీరాలంమండిలోని శ్రీ మహంకాళేశ్వర ఆలయంలో ఈనెల 8న సాయంత్రం 6 గంటలకు సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. సామూహిక వరలక్ష్మీ వ్రతం అనంతరం పంచ హారతి, సామూహిక హారతి, తీర్థ ప్రసాద వితరణ తదితర పూజ కార్యక్రమాలు ఉంటాయన్నారు.



హోంగార్డులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి


ధర్నాలో పాల్గొన్న ప్రొ. కోదండరాం తదితరులు

సంతోష్‌నగర్: ఆత్మహత్యకు ప్రయత్నించి ప్రాణాపాయ స్థితిలో అపోలో డీఆర్‌డీఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న హోంగార్డు రవీందర్‌ను గురువారం సాయంత్రం తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం పలువురు నాయకులు పరామర్శించారు. వారు రవీందర్ పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో హోంగార్డులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ హోంగార్డులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. హోంగార్డులకు సకాలంలో వేతనాలు ఇవ్వకుండా వేధిస్తుందని.. ప్రభుత్వం శ్రమ దోపిడీకి పాల్పడుతుందన్నారు.

గోషామహల్ బీజేపీ అభ్యర్థిగా ఆకాష్ జైస్వాల్ దరఖాస్తు

సుల్తాన్‌బజార్: గోషామహల్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా జాంబాగ్ బీజేపీ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ తనయుడు డాక్టర్ ఆకాష్ జైస్వాల్ గురువారం నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తును ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గోషామహల్ నియోజకవర్గంతో తనకు ఎంతో అనుబంధం ఉందని, స్థానికుడిగా తన పేరును పరిశీలించాలని బీజేపీ ఎలక్షన్ కమిటీ చీఫ్ ఈటల రాజేందర్‌ను కోరినట్లు తెలిపారు.


ఈటల రాజేందర్‌కు దరఖాస్తును అందజేస్తున్న ఆకాష్ జైస్వాల్

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


గుడిమల్కాపూర్ లక్ష్మీనగర్ చౌరస్తా వద్ద..

గోల్కొండ: తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు కురకుల కృష్ణ అన్నారు. గురువారం గుడిమల్కాపూర్ లక్ష్మీనగర్ చౌరస్తా వద్ద భారత్ జోడో కార్యక్రమం సంవత్సరం పూర్తయిన సందర్భంగా విజయ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో కార్యక్రమానికి దేశ ప్రజలు ఎంతగానో మెచ్చుకున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు చంటిబాబు, హమీద్‌ఖాన్, రవీందర్ తదితరులు ఉన్నారు.

పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యుల పనితీరు భేష్

గోల్కొండ: పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యుల పనితీరుకు వెలకట్టలేమని సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం ఆయన మెహిదీపట్నంలోని తన కార్యాలయంలో ఆసిఫ్‌నగర్, గోల్కొండ పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న వినాయక చవితి, మిలాద్ ఉన్‌నబీ ఉత్సవాలు శాంతియుతంగా జరిగేలా మైత్రి పీస్ అండ్ కమిటీ సభ్యులు తమకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అశ్పక్, ఏసీపీ ఎం.ఏ జావేద్, పీస్ కమిటీ సభ్యులు ఎస్.రాజువస్తాద్, షా నవాజ్‌ఖాన్, ఇలియాజ్ అలీ ఉన్నారు.


సౌత్ వెస్ట్‌జోన్ డీసీపీతో ఎస్.రాజు వస్తాద్ తదితరులు